TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 106 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.10.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# బీహార్‌లో రెండోవిడత పోలింగ్




రాంచీ: అమృత్ తెలంగాణ: బీహార్‌లో రెండో విడత ఎన్నికల ప్రచారం ఆదివారంతో ముగిసింది. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీకి ఈ నెల 11న(మంగళ వారం)) 20 జిల్లాల పరిధిలోని మిగితా 122 సీట్లకు ఓటింగ్ జరగనుంది. బరిలో 1302 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 3.70 కోట్లకుపైగా ఓటర్ల చేతిలో భవితవ్యం తేలనున్నది. రెండో విడత జరగనున్న పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు 1650 భద్రతాబలగాల కంపెనీలను మోహరించనున్నట్టు బీహార్ డీజీపీ వివరించారు. ఈనెల 6న 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో తొలిదశ పోలింగ్ జరిగింది. ఈసారి అధికార ఎన్డీయే, మహాగట్ బంధన్ మధ్య గట్టిపోటీ నెలకొంది. అధికార, ప్రతిపక్ష కూటములు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని హొరా హొరీగా ప్రచారం నిర్వహించాయి.

ఎన్డీయే తరపున ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు బహిరంగసభల్లో పాల్గొన్నారు. మహాగట్ బంధన్ నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, ప్రియాంకా గాంధీ, ఆర్జేడీ అగ్రనేత, మహాగట్‌బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ సుడిగాలి ప్రచారం నిర్వహించారు. చివరిరోజు సీపీఐ(ఎం) అభ్యర్థులు కూడా విస్తృతంగా ప్రచారాలు నిర్వహించారు. అభ్యర్థుల వెంట పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీలతో..సీపీఐ(ఎం) గెలిస్తే ప్రజాసమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని ఓటర్లను అభ్యర్థించారు. ఈనెల 14న బీహార్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

సరే అనేది ఓట్‌చోరీని కప్పిపుచ్చే ప్రయత్నం ఈసీ,బీజేపీ కలిసి వేసిన స్కెచ్ ఇది : రాహుల్ గాంధీ

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. సర్ అనేది ఓట్ల చోరీని కప్పిపుచ్చే ప్రయత్నమని విమర్శించారు. దీంతో ఓట్ల చోరీని సంస్థాగతం చేస్తున్నారని తెలిపారు. హర్యానాలో మాదిరి మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లో ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లోని పచ్‌మఢలో ఓ కార్యక్రమానికి హాజరైన రాహుల్ విలేకరులతో మాట్లాడుతూ ఈ మేరకు చేశారు.

'ఓట్ల దొంగతనం ఒక ప్రధాన సమస్య. ఇప్పుడు సర్ ప్రక్రియ దానిని కప్పిపుచ్చి, అధికారికంగా గుర్తింపు ఇవ్వడానికే ఉద్దేశించింది. కొద్ది రోజుల క్రితం నేను హరియాణా ఎన్నికలపై ఒక ప్రెజెంటేషన్ ఇచ్చాను. అక్కడ ఓటు చోరీ జరిగినట్టు నేను స్పష్టంగా చూశా. సుమారు 25 లక్షల ఓట్లు దొంగలించారు.అంటే ప్రతి 8 ఓట్లలో ఒకరిది నకిలీ ఓటు. ఆ డేటా చూసిన తర్వాత నేను నమ్ముతున్నా. అదే విధంగా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కూడా ఓటు దోపిడీ జరిగింది. ఇది బీజేపీ, ఈసీ కలిసి రూపొందించిన వ్యవస్థ. మా వద్ద ఇంకా చాలా వివరణాత్మక సమాచారం ఉంది. ఇప్పటివరకు కొంత మాత్రమే చూపించాం. తగిన సమయానికి మిగతా ఆధారాలను కూడా బయటపెడతాం' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే ప్రయత్నం

'ప్రజాస్వామ్యంపై సర్‌తో నేరుగా దాడి జరుగుతోంది. అంబేద్కర్ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కలిసి ఈ చర్యను సమన్వయం చేస్తున్నారు. ఫలితంగా దేశం తీవ్రంగా నష్టపోతోంది. భారత మాతకు నష్టం జరుగుతోంది' అని రాహుల్ వ్యాఖ్యానించారు.

బీహార్ మార్పు కోసమే ప్రజలు ఓటు వేశారు : తేజస్వీ యాదవ్

బీహర్ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ విజయం సాధిస్తుం దని సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు మార్పు కోసం ఓటేశారని, నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో కూడా అదే చేస్తారని అన్నారు. చివరి రోజు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో తేజస్వీ యావద్ మాట్లాడుతూ ప్రధాని మోడీని విమర్శించారు. తమ ప్రభుత్వం ఉన్న 17 నెలల సమయంలో ఇచ్చిన రిజర్వేషన్ గురించి ప్రధాని గానీ, మరెవరైనా మంత్రులు గానీ మాట్లాడటం లేదని అన్నారు. ప్రజలకు లభించాల్సిన 65 శాతం రిజర్వేషన్‌ను ప్రధాని ఇవ్వలేదని విమర్శించారు. ఆయన బీహార్‌కు, గుజరాత్‌కు ఏమి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.

'బీహార్‌లో చొరబాటుదారుల కారిడార్ ప్రతిపక్షాలపై అమిత్ షా ఆరోపణ


బీహార్‌లో ఎన్నికల ప్రచారంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రతిపపక్ష పార్టీలపై విమర్శల వర్షం కురిపించారు. ప్రధాని మోదీ బీహార్‌లో పారిశ్రామిక కారిడార్ నిర్మించాలని అనుకుంటూ ఉంటే, మహాగట్‌బంధన్ కూటమి మాత్రం చొరబాటుదారుల కోసం కారిడార్ నిర్మించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. "ఇటీవల రాహుల్ గాంధీ, లాలూ కుమారుడు (తేజస్వి యాదవ్?) బీహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టారు. దీని ప్రధాన లక్ష్యం బిహార్?లో నివసిస్తున్న పేదలు, దళితులు, ఈబీసీల జీవితాల్లో మార్పు తీసుకురావడం కాదు, కేవలం చొరబాటుదారులను రక్షించడం. వాస్తవానికి ప్రతిపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి. అని అమిత్‌షా ఆరోపించారు.

# టియు జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరిని బహిష్కరిస్తున్నాం



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి బాధ్యతల నుంచి తొలగిస్తూ టి యు జేఏసీ నుంచి బహిష్కరిస్తున్నామని టియు జేఏసీ వైస్ చైర్మన్ బోగే పద్మ, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కోతి మాదవి తెలిపారు. ఆదివారం సికింద్రాబాద్ లో పాత రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సుల్తాన్ యాదగిరి తన స్వార్థం కోసం నియంత పోకడ పోతూ అవకాశ వాద రాజకీయాలకు పాల్పడుతూ ఒంటెద్దు పోకడ పోతూ పాత కమిటీకి చెప్పకుండా ఆయన కొత్త వారిని రాష్ట్ర కమిటీ లోకి తీసుకొచ్చాడు.ఈ టియు జేఏసీ లో అన్ని రాజకీయా పార్టీలకు చెందిన వారు ఉన్నారు.. స్వలాభం కోసం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. టియు జేఏసీ రాజకీయాలకు అతీతంగా పని చేస్తుందని, అలాంటిది ఒక పార్టీ కి మద్దతు ఇవ్వడంలోనే సుల్తాన్ యాదగిరి అంతర్గత స్వార్థం తేటతెల్లం అయ్యిందని అన్నారు. అదేవిధంగా మహిళలు ముదుండాలి అంటూ మహిళలను అవమానపరుస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తొందరలోనే నూతన చైర్మన్ ను ఎన్నుకుంటామని పాత రాష్ట్ర కమిటీ, జిల్లాల కమిటీ సభ్యులు 60 మంది తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి యు జేఏసీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కోతి మాదవి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాబన్న, ప్రచార కార్యదర్శి డోలక్ యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే రాజేంద్ర ప్రసాద్, దేవా అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే ఇల్లు కులగొట్టే రాజ్యం: కేటీఆర్



హైదరాబాద్, అమృత్ తెలంగాణ: తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి నిప్పులు చెరిగారు. ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఆదివారం జూబ్లీహిల్స్‌లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ దొంగ పార్టీ అని అభివర్ణించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇల్లు కుల గొట్టే రాజ్యమని స్పష్టం చేశారు. హైడ్రా పేరుతో ఈ రెండేళ్లలో వేల ఇళ్లు కుల గొట్టారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి.. రేవంత్ రెడ్డికి గల్లి గల్లీలో చేపిస్తానని పేర్కొన్నారు. నవంబర్ 14వ తేదీన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కొట్టే దెబ్బతో సీఎం రేవంత్ రెడ్డి కుర్చీ ఉంటుందో.. పోతుందో తెలియదని కేటీఆర్ వ్యంగ్యంగా అన్నారు. ఈ రెండేళ్లలో అభివృద్ధి చేసి ఉంటే ఓటర్లకు కుక్కర్లు, చీరలు పంచె అవసరం ఏమి ఉందంటూ అధికార పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సీఎంగా మూడేళ్లు ఉంటాడో మూడు నెలలు ఉంటాడో తెలియని పరిస్థితన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలిచిన నియోజకవర్గాల్లో నిధులు మంజూరు చేయడం లేదన్నారు. కొత్తగా జూబ్లీహిల్స్‌లో గెలిస్తే ఇక్కడ నిధులు ఇస్తారా? అంటూ కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు సైతం ప్రభుత్వం పైసలు ఇవ్వట్లేదన్నారు. అలాగే కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు కూడా మంజూరు చేయడం లేదని గుర్తు చేశారు.

# భారీ ఉగ్రదాడులకు కుట్ర- హైదరాబాద్ వ్యక్తి సహా ముగ్గురు ఉగ్రవాదుల అరెస్ట్



అహ్మదాబాద్,అమృత్ తెలంగాణ: దేశవ్యాప్తంగా ఉగ్రదాడులకు కుట్ర పన్నుతున్న ముగ్గురు ఉగ్రవాదులను అహ్మదాబాద్‌లో గుజరాత్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) అరెస్టు చేసింది. గత ఏడాది నుంచి నిందితులపై నిఘా పెట్టిన గుజరాత్ ఏటీఎస్, ఆయుధాలు సరఫరా చేస్తుండగా ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. విచారణ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉగ్రదాడులకు వీరు ప్రణాళిక చేస్తున్నట్టు గుర్తించింది. నిందితుల వద్ద నుంచి రెండు గ్లోక్ పిస్టల్స్, ఒక బెరెట్టా పిస్టల్, 30 బుల్లెట్లు, 4 లీటర్ల ఆముదం నూనెను స్వాధీనం చేసుకుంది.

పలు ఉగ్రకార్యకలాపాల్లో పాల్గొన్నట్లుగా గుర్తింపు!

నిందితుల్లో ఒకడైన అహ్మద్ మొహియుద్దీన్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి అని గుజరాత్ డీఐజీ సునిల్ జోషి తెలిపారు. మరో ఇద్దరు నిందితులు ఆజాద్ సులేమాన్ షేక్, మొహమ్మద్ సుహెల్ సలీంఖాన్ ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందినవారని పేర్కొన్నారు. అహ్మద్ మొహియుద్దీన్ ఇప్పటికే పలు ఉగ్రకార్యకలాపాల్లో పాల్గొన్నాడని తెలిపారు. అహ్మదాబాద్‌కు అతడు వస్తున్నట్టు సమాచారం అందడంతో నిఘా పెట్టారు. అదాలజ్ టోల్ ప్లాజా సమీపంలో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

టెలిగ్రామ్ ద్వారా ఉగ్రసంస్థతో సంబంధాలు!

36 ఏళ్ల వయసున్నఅహ్మద్ మొహియుద్దీన్ చైనాలో ఎంబీబీఎస్ చేసినట్టు పోలీసులు తెలిపారు. దేశంలో పెద్ద ఎత్తున నష్టం కలిగించే ఉగ్రదాడి చేయాలని అహ్మద్ మొహియుద్దీన్ భావిస్తున్నట్టు పోలీసులు చెప్పారు. పలువురు విదేశీయులతోనూ టచ్‌లో ఉన్నట్టు గుర్తించారు. టెలిగ్రామ్ ద్వారా ఓ ఉగ్రసంస్థతో అతడు సంబంధాలు కొనసాగిస్తున్నాడు. ఆముదం గింజలను ప్రాసెస్ చేసిన తర్వాత మిగిలిపోయిన వ్యర్థ పదార్థాల నుంచి రైసిన్ అనే విషాన్ని తయారు చేస్తున్నట్టు గుర్తించారు.

కశ్మీర్‌లోనూ వీరి కదలికలు నమోదు!

గుజరాత్‌లోని కాలోల్ నుంచి ఆయుధాలు తీసుకుని మరో ప్రాంతానికి వెళుతుండగా అహ్మద్ మొహియుద్దీన్ చిక్కినట్టు పోలీసులు చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన మరో ఇద్దరు ఉగ్రవాదులను గుజరాత్‌లోని బనస్కాంతలో అరెస్టు చేశారు. ఉగ్రవాదానికి వీరు బాగా ప్రభావితమైనట్లు గుర్తించారు. వీరిద్దరు కూడా విదేశాల్లోని పలువురితో టచ్‌లో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఉగ్రదాడుల కోసం ఇప్పటికే దిల్లీ, అహ్మదాబాద్, లఖ్‌నవూలో రెక్కీ నిర్వహించినట్లు తెలిపారు. కశ్మీర్‌లోనూ వీరి కదలికలు నమోదైనట్లు చెప్పారు. నిందితులతో సంబంధం ఉన్న వారిని సైతం గుజరాత్ ఏటీఎస్ విచారిస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలో అల్ ఖైదా ఉగ్రసంస్థతో సంబంధం ఉన్న ఐదుగురిని గుజరాత్ ఏటీఎస్ అరెస్టు చేసింది. నిందితుల్లో బెంగళూరుకు చెందిన ఓ మహిళ సైతం ఉంది. ఆన్లైన్ వేదికగా ఆ మహిళ టెర్రర్ మాడ్యూల్ను నడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. పాక్లోని ఉగ్రసంస్థలతో సంబంధాలున్నట్టు తెలిపారు.

ఉగ్రవాదులకు సాయం చేస్తున్న ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ వేటు!

ఇదిలా ఉండగా పాక్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో జమ్మూకశ్మీర్లోని కథవా జిల్లాలో ఇద్దరు ఎస్పీవోలపై అధికారులు వేటు వేశారు. ఉగ్రవాదుల కార్యకలాపాలకు వీరు సాయం చేస్తున్నట్లు తేలడంతో విధుల నుంచి తొలగించామని అధికారులు పేర్కొన్నారు.

# ఆసియాలోనే తొలిసారి మృతదేహంలో రక్త ప్రసరణ పునఃప్రారంభం- దిల్లీలో వైద్యుల అరుదైన ఘనత




న్యూఢిల్లీ, అమృత్ తెలంగాణ: దేశ వైద్యరంగంలో ఒక మైలురాయిగా నిలిచే ఘనతను దిల్లీ వైద్యులు సాధించారు. మరణించిన తర్వాత మృతదేహంలో రక్త ప్రసరణను పునఃప్రారంభించి అవయవ దానం సాధ్యమయ్యేలా చేశారు. ఈ అరుదైన ప్రక్రియను ఆసియాలో తొలిసారిగా హెచ్‌సీఎంసీటీ మణిపాల్ హాస్పిటల్, ద్వారక వైద్య బృందం విజయవంతంగా నిర్వహించింది.

55 ఏళ్ల గీతా చావ్లా అనే మహిళ మోటార్ న్యూరాన్ డిసీజ్‌తో గత కొంతకాలంగా మంచానికే పరిమితమయ్యారు. ఆమెను నవంబర్ 5న శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కారణంగా హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. పరిస్థితి మరింత విషమించడంతో కుటుంబసభ్యులు లైఫ్ సపోర్ట్‌పై ఉంచకూడదని నిర్ణయించుకున్నారు. నవంబర్ 6 రాత్రి 8:43 గంటలకు ఆమె మరణించినట్లు వైద్యులు ప్రకటించారు.

గీతా చావ్లా అవయవదానం చేయాలనే ఆకాంక్షను గౌరవిస్తూ వైద్యులు "నార్మోథెర్మిక్ రీజినల్ పెర్ఫ్యూషన్" అనే అత్యంత క్లిష్టమైన విధానాన్ని చేపట్టారు. ఇది శరీరంలో గుండె ఆగిన తర్వాత, రక్త ప్రసరణను యంత్ర సహాయంతో తిరిగి ప్రారంభించే పద్ధతి. ఇందుకోసం ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజినేటర్ అనే ప్రత్యేక పరికరాన్ని ఉపయోగించారు.

"ఇది ఆసియాలో తొలిసారిగా మరణానంతరం రక్త ప్రసరణ పునఃప్రారంభించి అవయవాలను రక్షించిన సంఘటన" అని మణిపాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ చైర్మన్ డాక్టర్ శ్రీకాంత్ శ్రీనివాసన్ తెలిపారు. "సాధారణంగా భారత్‌లో అవయవదానం బ్రెయిన్ డెత్ తరువాతే జరుగుతుంది. అంటే గుండె మాత్రం ఇంకా కొట్టుకుంటూనే ఉంటుంది. కానీ డొనేషన్ ఆఫ్టర్ సర్క్యులేటరీ డెత్ లో గుండె ఆగిపోతుంది, కాబట్టి సమయమే కీలకం. ఎన్ ఆర్ పి ద్వారా మేం కాలేయం, మూత్రపిండాలను సజీవంగా ఉంచి భద్రంగా తీసే అవకాశం పొందాం" అని చెప్పారు.తదనంతరం జాతీయ అవయవ, కణజాల మార్పిడి సంస్థ ఆ అవయవాలను వెంటనే రోగులకు కేటాయించింది. చావ్లా కాలేయం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్ లో 48 ఏళ్ల వ్యక్తికి విజయవంతంగా మార్పిడి చేయగా, రెండు మూత్రపిండాలను 63, 58 ఏళ్ల పురుషులకు మాక్స్ హాస్పిటల్, సాకేత్‌లో ట్రాన్స్‌ప్లాంట్ చేశారు.మణిపాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గాస్ట్రోఎంటరాలజీ చైర్మన్ డాక్టర్ (కర్నల్) అవ్నీష్ సేథ్ మాట్లాడుతూ, "2024లో భారత్‌లో 1,128 మంది బ్రెయిన్ డెత్ దాతల ద్వారా అవయవదానాలు జరిగాయి. ఈ సంఖ్య ప్రపంచంలో ఎనిమిదో స్థానం. కానీ ఇప్పటి నుంచి సర్క్యులేటరీ డెత్ తర్వాత కూడా అవయవదానం సాధ్యమవుతుందని ఈ విజయంతో రుజువైంది" అన్నారు. "ఈ ఎన్ ఆర్ పి విధానం ద్వారా గుండె, ఊపిరితిత్తులు వంటి అవయవాలనూ భవిష్యత్తులో రక్షించవచ్చు. ఇది భారత వైద్యరంగానికి కొత్త దిశనిచ్చే ఆవిష్కరణ" అని పేర్కొన్నారు. గీతా చావ్లా కుటుంబం తీసుకున్న మానవతా నిర్ణయం అనేక మంది రోగులకు కొత్త జీవం ఇచ్చింది. వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు దీన్ని అవయవదాన అవగాహనకు ప్రేరణగా భావిస్తున్నాయి. మరణం తర్వాత కూడా ప్రాణాలను కాపాడే సాంకేతిక విజ్ఞానానికి గీతా చావ్లా ఉదాహరణగా నిలిచారు.

# జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక కఠిన తనిఖీలు

జిల్లా వ్యాప్తంగా 46 వాహనాలు సీజ్....
మైనర్ పిల్లలను,తల్లి తండ్రులను కలిపి 70 మందికి కౌన్సిలింగ్
మోటారు వాహన చట్టం ప్రకారం మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులదే బాధ్యత - జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరిక











అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ డ్రైవ్‌లో మొత్తం 46 మైనర్ డ్రైవింగ్ వాహనాలు సీజ్ చేయబడినవి. మైనర్లు మరియు వారి తల్లిదండ్రులు కలిపి మొత్తం 70 మందికి స్థానికంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం మైనర్ల వాహన నిర్వహణకు వాహన యజమాని (తల్లిదండ్రుల)దే బాధ్యత అని SHO లు హెచ్చరించారు. పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు పూర్తి బాధ్యతను తీసుకోవాలని వారు సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లాలో ఉన్న అన్ని స్టేషన్ల %ూనూ% లు పాల్గొన్నారు.

# ఏక కాలంలో జిల్లా వ్యాప్తంగా నాకాబంది

ప్రధాన రహదారులు, చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు
నంబర్ ప్లేటు, ఇన్సూరెన్స్ లేని వాహనాలపై స్పాట్ చలనాలు - జరిమానాలు వసూలు
నిషేధిత మద్యం, గంజాయి రవాణా అడ్డుకునే దిశగా నాకాబంది చర్యలు జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల










అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం 05:00 గంటల నుండి 07:00 గంటల వరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నాకాబంది నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో భాగంగా...

ప్రధాన చౌరస్తాలు, రహదారులు, చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించి నంబరు ప్లేటు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా వాహన పత్రాలు, లైసెన్స్, రిజిస్ట్రేషన్ మరియు ఇన్సూరెన్స్ లేని వాహనాలను గుర్తించి జరిమానా విధించారు.మరియు హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ వాహన చోదకులకు స్పాట్ చలనాలు వేయడం జరిగింది. నిన్న నిర్వహించిన నాకబంది కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 241 స్పాట్ చలనా కేసులు నమోదు కాగా, 46603 రూపాయల జరిమానా విధించడం జరిగింది.ఇంకా 96 వాహనాలకు 19655 రూపాయల జరిమానా విధించడమైనది. అంతే కాకుండా దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న 248 వాహనాలకు 45010 రూపాయల పెండింగ్ చాలానాల అమౌంట్ వసూలు చేయడం జరిగింది. మరియు 33 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహన చోదకులకు తెలియజేస్తూ ఎవరైన ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సహాయం అందదు అని తెలియ జేశారు. ఈ అంశాలనుఅన్నింటిని గుర్తు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని సూచించారు. అంతేకాకుండా, జిల్లా వ్యాప్తంగా పోలీసులు అనుమానాస్పద వాహనాలతో పాటు వ్యక్తులను కూడా పూర్తిగా తనిఖీ చేశారు.ముఖ్యంగా అక్రమ రవాణా, మాదకద్రవ్యాలు, గంజాయి, నిషేధిత మద్యం,ఇతర నిషేధిత వస్తువులను గుర్తించి అడ్డుకోవడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

ఈ తనిఖీల ద్వారా చట్టవిరుద్ధమైన వస్తువుల రవాణాను సమూలంగా అరికట్టడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ నాకాబందిలో ఇన్స్పెక్టర్లు, అన్ని స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్న, సోయాబీన్‌కు మద్దతు ధరతో కొనుగోలు ప్రారంభం జిల్లా కలెక్టర్ రాజార్షి షా



అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లా రైతుల కోసం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న, సోయాబీన్ పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఆదిలాబాద్, భీంపూర్, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, ఇంద్రవెల్లి, నార్నూర్ ప్రాంతాల్లో ప్రారంభించగా, సోయాబీన్ కొనుగోలు కేంద్రాలు ఆదిలాబాద్, జైనద్, బేల, భీంపూర్, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు తమ పంటలను శుభ్రపరచి, తేమశాతం మొక్కజొన్నకు 14%, సోయాబీన్‌కు 12% మించకుండా ఎండలో ఆరబెట్టి, గ్రామాలవారీగా కేటాయించిన తేదీల్లో సంబంధిత కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలను మించిన పంటను కొనుగోలు చేయబడదని స్పష్టం చేశారు. రైతులు తమ పంట నాణ్యతపై అనుమానం ఉంటే ముందుగా కొంత నమూనా తీసుకెళ్లి సంబంధిత మార్కెట్‌యార్డులో పరీక్షించుకోవచ్చని, ప్రమాణాలు సరిపోతేనే పంటను తీసుకురావాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రాల వివరాలు, సందేహాల నివృత్తి కోసం రైతులు ఫోన్ నెంబర్: 6300001597ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

# జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమాలు : జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనపై రేపటి (10.11.2025) నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నట్లు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసిడిఎస్ అధికారులు బృందాలుగా ఏర్పడి, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో బాల్య వివాహాల అనర్థాలు, నిర్మూలన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 14వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. అదేవిధంగా 18 వ తేదీన గ్రామాలలో ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తారని వివరించారు. 20వ తేదీ నుంచి డివిజన్ల వారీగా, వివాహ ఆహ్వాన పత్రికల ప్రింటింగ్ ప్రెస్, డీజే యజమానులు, పూజారులు, పాస్టర్లు, ఖాజీలతో సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. డిసెంబర్ ఒకటవ తేదీ వరకు వివిధ కార్యక్రమాల రూపేనా జిల్లా ప్రజల్లో బాల్యవివాహాల నిర్మూలలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సంపూర్ణంగా బాల్యవివాహాలను అరికట్టేలా చర్యలు చేపట్టినట్లు అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బాధలో ఓదార్పు



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



విట్టల్ తండా మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



నిర్మల్ జిల్లా ముధోల్ నవంబర్ 9 అమృత్ తెలంగాణ ముధోల్ మండలంలోని రువ్వి గ్రామానికి చెందిన రాథోడ్ రంగారావు,తల్లి లక్ష్మిబాయి గత కొన్ని రోజుల క్రితం స్వర్గస్థులైనారు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి, ఆదివారం రోజు పరామర్శించటం జరిగింది. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటీసీ సభ్యులు సురేందర్ రెడ్డి, మరియు మాజీ జడ్పీటీసీ మంత్రి గంగాధర్, బ్రహ్మంగావ్ మాజీ సర్పంచ్ రాంరెడ్డి, మరియు మాజీ రువ్వి సర్పంచ్ గౌతమ్, గన్నోరా మాజీ సర్పంచ్ కిష్టయ్య, మాజీ సర్పంచ్ హరీఫ్ మరియు సుధాకర్. నగేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# తాలూకా మున్నూరు కాపు సంఘం అడహ్ కమిటీ కన్వీనర్ గా అశోక్




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ తాలూకా మున్నూరు కాపు సంఘం నూతన కన్వీనర్ గా సంద అశోక్ , కో కన్వీనర్గా గాలి నర్సింగ్ మంద అశోక్ తో కూడిన కార్యవర్గం ఏకగ్రీవంగా తాలూకా మున్నూరు కాపు సంఘంలో ఎన్నిక. తదితరులు పాల్గొన్నారు

# బీసీల చైతన్య సదస్సు విజయవంతం

జోగులంబ గద్వాల :అమృత్ తెలంగాణ: బిసి లకు 42 శాతం రిజర్వేషన్ ను సాధించడానికి గద్వాల నుండే ఉద్యమ ప్రారంభం అయిందని రాష్ట్ర వక్తలు పేర్కొన్నారు. రిజర్వేషన్ సాధనకై రాష్ట్ర బిసి జేఏసీ, బహుజన ఉద్యమాలతో కలిసి పని చేస్తామని తీర్మానించారు. ఈ సదస్సులో జిల్లా వ్యాప్తంగా బిసి లు, బహుజన ఉద్యమ పార్టీలు, సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర అధికార పార్టీల మీద తీవ్రమైన ఒత్తిడి తీసుకొని రావాలని ప్రతినబునారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, బహుజన విద్యావేత్త అక్కల బాబు గౌడ్, బిసి చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య కార్య నిర్వాహకులు, బహుజన ఉద్యమ నాయకులు బిఆర్ఎస్ నాగర్ దొడ్డి వెంకట్రాములు, జేఏసీ మధుసూదన్ బాబు, అవాజ్ కమిటీ అతికూర్ రహిమాన్, బహుజన రాజ్య సమితి వాల్మీకి, వినోద్ కుమార్, టిఆర్ఎస్వి కుర్వ పల్లయ్య, శంకర ప్రభాకర్, కృష్ణయ్య, రహిమతుల్లా,అచ్చన్న గౌడ్, నాగన్న, కిరణ్,చాకలి ఆంజనేయులు, ఐజ వీరేష్, తదితరులు తమ కార్యాచరణను వివరించారు.

# భూమీ కబ్జా ఆరోపణలు కాదు - ఆధారాలు ఉన్నాయి మీడియా సమావేశంలో మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 09: జగిత్యాలలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించాడు భూ కబ్జా ఆరోపణలు కాదు ఆధారాలతో మాట్లాడుతున్నాను అన్నారు,ఆస్తులను కాపడటం బాధ్యతగా భావించాలి అని,నా ప్రజా జీవితంలో నా బాధ్యత నిర్వాహణలో భవిష్యత్‌కు ఉపయోగపడేలా ఎస్సారెస్పీ ధరూర్ క్యాంపు ఆస్తులను పరిరక్షించాను అన్నారు,దేవాదాయ ఆస్తులను సైతం కాపాడాను.మున్సిపల్ ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను భావించి కాపడటం బాధ్యతగా భావిస్తున్నా అన్నారు

1952 లో జగిత్యాల పట్టణంలో పెట్రోలు, డిజిల్, కిరోసిన్ కోసం ఔట్‌లెట్ ఏర్పాటు కోసం 20 గుంటల స్థలం వివాదంపై కిభాలపై మాట్లాడటం జరిగిందని డ్యాక్యుమెంట్ తెరపైకి వచ్చింది

దీనిపై అనేక అనుమానాలు కూడా ఉన్నాయి.దారం వీర మల్లయ్య కు స్థలం వినియోగం కోసం ఇచ్చారు.

1964 స్థల వివాదం తలెత్తింది.అప్పుడు వారు ఓనర్‌షిప్ దాఖలు చేయలేదు.1975 వరకు కిబాల పత్రం తెరమీదకు రాలేదు ఆ తర్వాత జిరాక్స్ పత్రం తెచ్చారు కిబాల ద్వారా జరిగిందని డ్యాక్యుమెంట్ తెరకెక్కించారు.దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయి

దార వీరమల్లయ్య ఉన్నాన్ని రోజులు కిబాల ఎందుకు తెరమీదకు రాలేదు.ఆయన చనిపోయిన తర్వాత మాత్రమే కిబాల పత్రం వచ్చిందంటే అనుమానాలకు తావిస్తుంది.అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా యాజమాన్య హక్కులపై ఏ కోర్టులోనూ ప్రయత్నం చేయలేదు.డివిజన్ బెంచ్ జడ్జిమెంట్‌లో చట్టపరంగా చర్యలు తీసుకునే వరకు కొనసాగించవచ్చని తీర్పుచెప్పారు,1975 తర్వాత వారసులు కిబాల తెరమీదకు తెచ్చారు.ఎక్కడా కూడా ఓనర్ షిప్‌పై ప్రయత్నాలు చేయలేదు..

జిరాక్స్‌పై అభిప్రాయం వ్యక్తం చేయటం సాధ్యం కాదని హైకోర్టు వెల్లడించింది,మంచాల కృష్ణ ఒరిజనల్ కిబాలను హైకోర్టుకు, డివిజన్ బెంచ్‌కు దాఖలు చేయలేదు,కోర్టులో కేసు గెలువాలంటే ఓరిజనల్ డ్యాక్యుమెంట్ దాఖలు చేయాలి. ఎందుకు చేయలేదు అన్నారు

హైదరాబాద్ లాగా హైడ్రా ఉంటే ఇప్పటికే కూల్చేవారు




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

వేములవాడలో కోర్టు ఇంజక్షన్ ఉన్నా కోట్టెశారు.కరీంనగర్‌లోనూ స్మితా సబర్వాల్ తొలగించాలి..

యాజమాన్యపు హక్కులు లేని ఆస్తిని ఇతరులకు ఎలా అమ్ముతావు.,అమాయకులకు యాజమాన్యపు హక్కు లేకుండానే కొంత ఆస్తిని అమ్మాడు,దారం వీరమల్లయ్యకు ఇవ్వబడింది.ఇది వారసత్వపు ఆస్తి కాదు,సీఎం రెవంత్‌రెడ్డి హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ఆస్తులను చేజిక్కించికుంది. -రూ.100 కోట్ల ఆస్తిని చేజిక్కించుకోవాలి,వీరమల్లయ్య ఉన్నన్ని రోజులు కిబాల తెరమీదికి రాలేదని వాస్తవం కాదా? అని అడిగారు,1952లో ఇస్తే కిబాలలో 1958లో రాశారు,మున్సిపల్ అధికారులు,కుమ్మక్కయ్యారు,అందరిపై చర్యలు తీసుకోవాలి, కానీ అండదండలు ఉన్నాయని బెదిరిస్తున్నాడు సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# గుప్త నిధులు ఉన్నాయని ప్రాణం పోగొట్టుకున్న వ్యక్తి

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 09: జిల్లా బీర్పూర్ మండలం కండ్లపల్లికి చెందిన శ్రీరాముల సవత, తన ఇంట్లో గుప్తనిధులు ఉన్నాయని నమ్మి, వాటిని వెలికితీయడానికి అనంతారంకు చెందిన నారవేణి మొగిలి (51)తో పాటు మరికొందరిని పిలిపించింది. 8 ఫీట్ల లోతు గుంత తవ్వగా, గుంతలోంచి పైకి వస్తున్న సమయంలో నారవేణి మొగిలి చేయి కరెంటు బోర్డుకు తగిలి షాక్ తో మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు బీర్పూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా



స్థలాన్ని సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ రాజు పరిశీలించారు.

# పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 09:ఆదివారం జగిత్యాల పట్టణంలోని 25వ వార్డులో రూ. 10 లక్షల నిధులతో చేపట్టిన సీసీ డ్రైన్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా ప్రణాళికాబద్ధంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

# నవంబర్ 23 న, మాలల రణభేరి మహాసభ ను జయప్రదం చేయండి

## మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు పిలుపు





జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 09:నవంబర్ 23 న హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియం గ్రౌండ్ లో జరుప తలపెట్టిన మాలల రణభేరి మహాసభ విజయవంతం కోసం మాలల చైతన్య యాత్ర లో బాగంగా మహబూబ్ నగర్ కు వచ్చిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, డాక్టర్ అంబేద్కర్ కళా భవన్ లో ముఖ్య నాయకులతో కలిసి మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు అనంతరం వారు మీడియా తొ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత జనాభా లెక్కలు లేకుండా, ఎలాంటి ఎంపరికల్ డేటా తీసుకోకుండా సుప్రీం కోర్టు సూచనలను పాటించకుండా 2011 జనాభా లెక్కల తో వర్గీకరణ చేసిందని, రోస్టర్ పాయింట్ల కేటాయింపు లోను మాలలకు తీవ్ర నష్టం జరిగేలా సబ్ కమిటీ సభ్యులు కుట్రపూరితంగా చేశారని, 5% కేటాయించిన గ్రూప్ 3 లోని మాలలకు, 1% ఉన్న గ్రూప్ 1 లోని వారికంటే తక్కువ ఉద్యోగాలు వస్తున్నాయంటే 1% కంటే తక్కువ రిజర్వేషన్ ను మాలలకు కేటాయించారూ అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన యువకుడు.

వేములవాడ అమృత్ తెలంగాణ నవంబర్ 09: వేములవాడ టౌన్ లోని రఘుడు ఎల్లమ్మ మూలమలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. అతివేగంగా వస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతి చెందిన యువకుడు జగిత్యాల జిల్లాకు చెందిన పాలిటెక్నిక్ విద్యార్థి కాగా, అతనితో పాటు ప్రయాణిస్తున్న మరో వ్యక్తి రఘుడు గ్రామానికి చెందినవాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, అతివేగమే ప్రమాదానికి కారణమని భావిస్తూ కేసు నమోదు చేసి



దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు.

# మెట్ పల్లి మున్సిపాలిటీకి దక్కిన జాతీయ గౌరవం.

మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 09:కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో మెట్పల్లి మున్సిపాలిటీకి అరుదైన గౌరవం లభించింది. 16 రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమం లో, పట్టణంలోని పురాతన కోనేరు నుండి చెత్తను సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా, చెత్తతో ఉన్న మరియు శుభ్రం చేసిన కోనేరు చిత్రాలను సీడీఎంఏ కార్యాలయానికి పంపించారు. రాష్ట్రం నుంచి మెట్పల్లి పురాతన కోనేరుకు



సంబంధించిన రెండు చిత్రాలు స్వచ్ఛతా హీ సేవ సైట్‌లో ప్రదర్శించబడ్డాయి.

# తండ్రి పై కత్తితో దాడి చేసిన కొడుకు.

## తండ్రికి తీవ్ర గాయాలు,ఆసుపత్రికి తరలింపు.




గాయాలతో తండ్రి గంగ నర్సయ్య

మెట్ పల్లి అమృత్ తెలంగాణ నవంబర్ 09: మెట్ పల్లిలో తండ్రి పై కొడుకు దాడి చేశాడు,వివరాల్లోకి వెళితే..పట్టణంలోని బోయవాడ లో ఆదివారం ఎల్లా గంగా నర్సయ్య పై అతని కొడుకు అన్వేష్ కత్తితో దాడి చేశాడు. దాడిలో నర్సయ్య కు తీవ్ర గాయాలు కాగా అతనిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో నిజామాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం కాగా దాడికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భువనగిరి అర్బన్ కాలనీలో అగ్నిప్రమాదం

భువనగిరి: అమృత్ తెలంగాణ: భువనగిరి అర్బన్‌లోని ఓ ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించింది. ఆదివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో తడక ప్రకాష్ ఇంట్లో మంటలు అంటుకొన్నాయి. మంటల ధాటికి నగదు, బంగారం, బియ్యం, బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేరు ప్రాణనష్టం జరగలేదు. ఇంట్లో నుండి మంటలు రావడంతో ఇరుగు పొరుగు వారు చూసి ఇంటి తాళం పగలకొట్టి మంటలు ఆర్పారు. సుమారు 5 లక్షల వరకు నష్టం జరిగిందని బాధితులు తెలిపారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన పేద ఇంటి విద్యార్ధినికి ఆర్థిక సహాయం



మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ఎల్లయ్య మార్తమ్మ దంపతుల కుమార్తె సబిత నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి సిద్దిపేట ఆర్వీఎం మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. ఎల్లయ్య మార్తమ్మ కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. చాలా పేద కుటుంబం కావడంతో వారి కుమార్తె సబితకు మెడికల్ కళాశాలలో చేర్పించడానికి ఆర్థిక సహాయం అందించాలని దాతలను కోరడంతో వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యులు వెంటనే స్పందించి ఎంబిబిఎస్ కళాశాలలో చేరడానికి కావలసిన ఆర్థిక సహాయం 40 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సైదులు గౌడ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు వీరశేఖర్ జర్నలిస్టు షేక్ ఆరిఫ్, మచ్చా వెంకటేశ్వర్లు, సైదా హుస్సేన్, కానిస్టేబుళ్లు ఒగ్గు వెంకటేశ్వర్లు వీరాంజనేయులు జేఎల్‌ఎం రాగ్యా నాయక్, ఆర్ఎంపీ వైద్యులు ఓర్సు శ్రీనివాస్ గ్రామ పెద్దలు చిలుక విద్యాసాగర్ సామాజిక కార్యకర్త ఫర్వేజ్ ఎలిమినేటి అంజి రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్-విజయవాడ హైవేపై రోడ్డు ప్రమాదం

చౌటుప్పల్ .అమృత్ తెలంగాణ: నల్గొండ జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం బ్రిడ్జిపై ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది.ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న బీఎండబ్ల్యూ కారు ముందున్న లారీని వేగంగా ఢీ కొట్టి అదుపుతప్పింది. అదే వేగంతో ముందుకు దూసుకెళ్లి ఎదురుగా వస్తున్న స్విఫ్ట్ కారుపై పడిపోయింది. ఈ ఘటనలో రెండు కార్లలో ఉన్న పలువురు గాయపడ్డారు.రోడ్డు ప్రమాదం కారణంగా కొయ్యలగూడెం బ్రిడ్జి వద్ద ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించిపోయింది.

ప్రమాద సమాచారం అందుకున్న చౌటుప్పల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.మన్మథ కుమార్ తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.క్షతగాత్రులను ప్రాథమిక చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రి తరలించి జాతీయ రహదారిపై స్తంభించిన వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.జాతీయ రహదారిపై తరచుగా ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. తక్షణమే జాతీయ రహదారిని ఎనిమిది వరుసల జాతీయ రహదారి ఏర్పాటు చేస్తే కానీ ఇక్కడ ఇబ్బందులు తప్పేటట్లు లేవని స్థానికులు కోరుతున్నారు

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



జగిత్యాల, అమృత్ తెలంగాణ నవంబర్ 9: సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నవంబర్ 9, 2024 రోజున చంటి ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. కావున నవంబర్ 9, 2025 నాటికి మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా, జగిత్యాల జిల్లా అధ్యక్షులు వోడ్నాల రామారావు ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో కేకు కట్ చేసి ప్రథమ వార్షికోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ వోడ్నాల రామారావు మాట్లాడుతూ ౹ ప్రభుత్వ ఆఫీసుల్లో సామాన్య ప్రజానీకానికి సమాచార హక్కు చట్టం అందజేయడమే లక్ష్యంగా, ఈ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ద్వారా ప్రజలందరికీ దీనిపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చిప్ప నిరంజన్, గట్ల ప్రకాష్, జిల్లా కన్వీనర్ బద్రి సృజన్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లికొండ సంతోష్ కుమార్, కస్తూరి వెంకటరమణ, ఉపాధ్యక్షులు గుట్ట రమేష్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు అబ్బూరి రాజనర్సయ్య, కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలే అజయ్, కోరుట్ల అధికార ప్రతినిధి కైలాస సాయి కృష్ణ, జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు కంది చంద్రశేఖర రావు, జగిత్యాల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సయ్యద్ జహంగీర్, ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు బుర్ర నాగరాజ్ తదితరులు వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# మృతురాలి కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో పరామర్శ..

వెల్దండ :అమృత్ తెలంగాణ: వెల్దండ మండల పరిధిలోని లాలు తండాకు చెందిన నేనావత్ చౌలి అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధగోని రమేష్ గౌడ్ , కొప్పు కృష్ణయ్య, కేషమోని గణేష్ గౌడ్, ఆంబోతు వెంకటేష్ , రత్లవత్ దాముల నాయక్ ,బాలు, లాలు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిల ప్రతిభ




పాలకుర్తి :అమృత్ తెలంగాణ: జోనల్ స్థాయి క్రీడల్లో మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినిలు ప్రతిభను కనబరిచి సత్తా చాటారని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సందరాజా స్వరూప తెలిపారు. ఆదివారం స్వరూప మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఈనెల 5 నుండి 8 వరకు జరిగిన క్రీడల్లో విద్యార్థినిలు ప్రతిభను కనబరిచి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారని తెలిపారు. 14 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల లోపు విద్యార్థినీలకు నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడల్లో అథ్లెటిక్స్, కోకో, కబడ్డీ, వాలీబాల్, టెన్నిస్ క్రీడల్లో ప్రతిభను కనబరిచి ఆల్ రౌండర్ గా నిలిచారని తెలిపారు. క్రీడారంగాల్లో మొదటి, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారని అన్నారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతివను కనబరిచి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని ఆకాంక్షిస్తూ జోన్ స్థాయి క్రీడల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థినీలను ప్రిన్సిపాల్ స్వరూపతో పాటు వైస్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి, పిడి షేక్ రేష్మ, పిటి నాగపూర్ణులతో పాటు ఉపాధ్యాయులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# రాజన్న క్షేత్రంలో సినీ నటుల మొక్కులు..



వేములవాడ : అమృత్ తెలంగాణ: పవిత్ర కార్తీక పౌర్ణమి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయాన్ని ఆదివారం సినీ ప్రముఖులు సందర్శించారు. స్థానిక సినీ నటుడు వారాల దేవయ్య సహకారంతో వెండి తెర హాస్యనటుడు, క్యారెక్టర్ ఆర్టిస్ట్ రచ్చ రవి కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాను నటిస్తున్న నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న అఖండ-2 చిత్రం ఘన విజయం సాధించాలని రచ్చ రవి రాజన్న స్వామి, బద్ది పోచమ్మ తల్లి, భీమన్నకు మొక్కులు చెల్లించారు.

ఈ కార్యక్రమంలో సినీ నటుడు, విలన్ పాత్రదారి తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్టు యూనియన్ జాయింట్ సెక్రటరీ కె. రామ్ మోహన్ కూడా పాల్గొన్నారు. వేములవాడ పుణ్యక్షేత్రాలను దర్శించిన సందర్భంగా వారాల దేవయ్య రచ్చ రవి, రామ్ మోహన్‌లను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉదారతను చాటిన స్నేహబంధం..

పెద్దవంగర :అమృత్ తెలంగాణ: వారంతా చిన్ననాటి స్నేహితులు, అంతా కలిసి మెలిసి చదువుకున్నారు. పెరిగి పెద్దయ్యాక, ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదువుకున్న చిన్ననాటి మిత్రుడు మృతి చెందాడని తెలుసుకుని చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పంతో, బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపారు. తమకు చేతనైన సాయాన్ని చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు సేకరించిన నగదు మొత్తాన్ని స్నేహితుడి భార్యకు అందజేశారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని పోచారం శివారు భద్రు తండాకు చెందిన ధరావత్ సోమాని (41) ఇటీవల గడ్డి మందు తాగి మృతి చెందాడు. 1997-98 పదో తరగతి బ్యాచ్ కు చెందిన స్నేహితులు కలిసి రూ. 21 వేలు స్నేహితుడి భార్య అనిత, కుమారుడు వేణు కు అందజేశారు. స్నేహితుడితో ఉన్న జ్ఞాపకాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కొమరమల్లు,



సంపత్, రాము, సోమన్న, శ్రీనివాస చారి, లక్ష్మణ్, మేనక, రోజా, లలిత, కళ్యాణి, నాగమణి, ఉదయ్, కుమార్, నరేష్, రమేష్, చంద్రశేఖర్, శ్రీను, సతీష్, శ్రీను, మురళి, సుధాకర్, రమేష్, రామకృష్ణ, గోపాల్, స్వామి, ఎర్రన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి 1 హాస్యన సన్మానిస్తున్న తెలంగాణ ఫోరం ఉద్యమ నాయకులు

రామగిరి :అమృత్ తెలంగాణ: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సెంటినరీ కాలనీ రామగిరి మండలం పెద్దపల్లి జిల్లాకు చెందిన కదార కళాధర్ రెడ్డి- అరుణ దంపతుల కూతురు కదరా హాస్య రెడ్డి కి శాతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2021- 22 సంవత్సరానికి గాను ఎంఫార్మసీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. అలాగే రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, వైస్ ఛాన్సర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ సాధించి అందుకున్న సందర్బగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె



రాజేశం ముదిరాజ్, రామగిరి మండల అధ్యక్షులు పరంకుశం శ్రీనివాస చారి, చేతుల మీదుగా ఘనంగ సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులు బత్తుల శంకర్, వనం శేషగిరిరావు, ఆరెందల ప్రకాష్, కీర్తి లక్ష్మీనారాయణ, తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొని అభినందించారు


# కెల్విన్ క్లైయిన్ ఇన్నర్‌తో రెచ్చిపోయిన బ్యూటీ



కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు. కానీ బాలీవుడ్ లో కపూర్‌ల కుటుంబంతో సంబంధం లేకుండానే మరో కపూర్ గాళ్ నటిగా రాణిస్తోంది. ఫ్యాషన్ అండ్ మోడలింగ్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీ భవిష్యత్ లో పెద్ద స్టార్ అవ్వాలని కలలు గంటోంది. ఇక ఆకాంక్ష సోషల్ మీడియా పోస్టులకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఆకాంక్ష రంజన్ కపూర్ బాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్. గిల్టీ (2020) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ బ్యూటీ ఆరంగేట్రమే ఫిల్మ్‌ఫేర్ %ఋ% అవార్డుల నామినేషన్‌ను అందుకుంది. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రే (2021)తో ఓటీటీ రంగంలోకి ప్రవేశించింది. ఆకాంక్ష తండ్రి శశి రంజన్ అనుష్క రంజన్ అనే అక్క ఉంది. తను కూడా నటి. జమ్నాబాయి నర్సీ స్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆకాన్షా విస్లింగ్ వుడ్స్ నుండి యాక్టింగ్ డిప్లొమాను అభ్యసించింది. .సింగిల్ గానా? ఆకాంక్ష కపూర్ తన కెరీర్‌ను 2019లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ డీకోడెడ్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత 'తేరే దో నైనా' అనే మ్యూజిక్ వీడియోలో అపరశక్తి ఖురానాతో కలిసి కనిపించింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ చిత్రం గిల్టీతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో అత్యాచార బాధితురాలిగా కనిపించింది. ఆకాంక్ష నటనకు ఉత్తమ సహాయ నటి (మహిళ)గా నామినేషన్ దక్కించుకుంది. తర్వాత 2021 నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రేతో తన వెబ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. ఈ సిరీస్‌లో హర్షవర్ధన్ కపూర్ సరసన కనిపించింది. ఆమె తదుపరి సంగీత వీడియో 'హమ్ హి హమ్ దే'లో ఆషిమ్ గులాటీతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాజ్‌కుమార్ రావ్, రాధికా ఆప్టే మరియు హుమా ఖురేషీలతో కలిసి 'మోనికా, ఓ మై డార్లింగ్'లో కనిపించింది. ఆకాంక్ష నటించిన రెండవ చిత్రమిది. ఇది విమర్శకులు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆకాంక్ష నటిగా షైన్ అయింది. తనకంటూ ఓ ప్రత్యేక మార్గాన్ని ఏర్పరుచుకునేందుకు ఆకాంక్ష హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం మాయా వన్ అనే చిత్రంలో నటిస్తోంది.

# మళ్లీ షూటింగ్ కు సిద్ధమవుతున్న మహేష్


ఆర్ఆర్ఆర్ తర్వాత దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ29 టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం దేశం మొత్తం ఎదురుచూస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై అంచనాలు తారా స్థాయిలో ఉండగా, ప్రపంచ వ్యాప్తంగా సంచలనాలు సృష్టించేలా రాజమౌళి దీన్ని తెరకెక్కిస్తున్నారు. కనీసం సినిమాను అనౌన్స్ కూడా చేయకుండానే ఎస్ఎస్ఎంబీ29ను మొదలుపెట్టి సెట్స్ పైకి తీసుకెళ్లి ఆల్రెడీ రెండు షెడ్యూల్స్ ను కూడా పూర్తి చేశారు రాజమౌళి. రెండు షెడ్యూల్స్ షూటింగ్ అయిపోయాక షూటింగ్ కు కాస్త గ్యాప్ ఇచ్చింది చిత్ర యూనిట్. ఈ గ్యాప్ లో ప్రియాంక చోప్రా మళ్లీ యూఎస్ వెళ్లగా రాజమౌళి తన డాక్యుమెంటరీ ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్ ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లారు. ఇక హీరో మహేష్ బాబు తన ఫ్యామిలీతో కలిసి వెకేషన్ కోసం రోమ్ కు వెళ్లారు. వెకేషన్ కు వెళ్తూ ఎయిర్‌పోర్టులో మహేష్ తన పాస్‌పోర్ట్‌ను అక్కడున్న ఫోటోగ్రాఫర్లకు చూపించిన



వీడియో నెటిజన్లను ఆకట్టుకోవడంతో పాటూ నెట్టింట వైరల్ కూడా అయింది. అయితే ఇప్పుడు మహేష్ తన వెకేషన్ ను ముగించేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్ కు వచ్చిన మహేష్ ఇప్పుడు మళ్లీ రాజమౌళి తో కలిసి సెట్స్ లో జాయిన్ అవడానికి రెడీగా ఉన్నారు. త్వరలోనే ఎస్ఎస్ఎంబీ29కు సంబంధించిన నెక్స్ట్ షెడ్యూల్ మొదలయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ఈ సినిమాకు విజయేంద్ర ప్రసాద్ కథను అందించగా, ఫారెస్ట్ అడ్వెంచర్ గా ఎస్ఎస్ఎంబీ29 రూపొందుతుంది. ప్రియాంక చోప్రా కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో పృథ్వీ రాజ్ సుకుమారన్ కూడా నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం కీరవాణి సంగీతం అందిస్తున్న ఎస్ఎస్ఎంబీ29ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్ లో కె.ఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాను అనౌన్స్ చేస్తూ రాజమౌళి ప్రెస్ మీట్ నిర్వహిస్తారని ఫిల్మ్ నగర్ లో వార్తలు వినిపిస్తున్నాయి.

# బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా?


చివరికి ఎలాగూ ఉన్న పరిచయాలతో మళ్లీ టాలీవుడ్ ఛాన్సులు ఒడిసిపట్టు కుంటు న్నట్లు కనిపించింది. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత పూజాహెగ్డే ఎలాంటి పరిస్థితుల్లోకి వెళ్లిందో తెలిసిందే. తెలుగు అవకాశాలు కాదని మరి హిందీకి వెళ్లడంతో అక్కడ సీన్ ఒక్కసారిగా రివర్స్ అయింది. అవకాశాలు ఇచ్చినట్లే ఇచ్చి చేతిలో ఛాన్సులు లాక్కున్నట్లు కనిపించింది. వచ్చిన అవకాశాల్లో నటించిన అవి బాక్సాఫీస్ వద్ద నిరుత్సాన్నే మిగిల్చాయి. దీంతో చేతిలో కొత్త అవకాశాలు లేక..తెలుగు ఛాన్సులు రాక ఇబ్బంది పడింది. చివరికి ఎలాగూ ఉన్న పరిచయాలతో మళ్లీ టాలీవుడ్ ఛాన్సులు ఒడిసిపట్టు కుంటు న్నట్లు కనిపించింది. కానీ దురదృష్టం వెంటాడుతుంటే చేసేదేముంటుంది? కమిట్ అయిన ప్రాజెక్ట్ అర్ధంతరంగా ఆగిపోవ డంతో మళ్లీ డైలమాలో పడాల్సిన పరిస్థితి కనిపించింది. సరిగ్గా ఇదే సమయంలో హిందీలో అయితే ఈ అవకాశం కూడా ఎంతవరకూ నిజమో అన్న సందేహం సైతం తనలో తనకి కలిగింది. ఉంటుందా? ఊడుతుందా? అన్నది సెట్స్ కి వెళ్లేవరకూ నమ్మకం పెట్టుకున్నట్లు కనిపించన పరిస్థితి. తాజాగా తన సంతోషాన్నంతటిని సోషల్ మీడియా లో షేర్ చేసుకోవడంతో ఛాన్స్ నిజమే అని ఖరారైంది. సినిమా షూట్ లో పాల్గొన్నట్లు అమ్మడు రివీల్ చేసింది. రెండు రోజులుగా సెట్స్ కి వెళ్తున్న ట్లు తెలిపింది. దీంతో ఈ సినిమాలో తానే హీరోయిన్ అని మరోసారి కన్ఫమ్ చేసుకుంది. వచ్చిన అవకా శాలు చేజారిపోతే



ఎలా ఉంటుందో? అమ్మడికి ఇప్పుడు బాగానే అర్థమైంది. షూటింగ్ లో జాయిన్ అయ్యాను? అన్న విషయాన్ని పూజాహెగ్డే కెరీర్ లో ఇంత వరకూ ఏ సినిమా విషయంలో చెప్పలేదు.




# పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!




'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది 'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా? ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com